


అది ఒక పల్లెటూరు. ఆ వూరిలో దాదాపు రెండు వేలమంది నివసిస్తున్నారు. కిరణ్ రాయ్ ఆ గ్రామంలో సంపన్న గృహస్థులలో ఒకడని చెప్పవచ్చు.

అప్పటికి రాత్రి దాదాపు మూడు జాములు గడచిపోయినట్లే. వూరు మాటుమణిగి ఉంది. గ్రామసింహాలు వీధులలో అక్కడక్కడ ఓరగన్నులతో విశ్రమిస్తున్నాయి కిరణ్ రాయ్‌కి అప్పుడే ఎందుకో మెలకువ వచ్చింది నిద్రపట్టక అటూఇటూ దొర్లుతున్నాడు కిరణ్ తన యింట్లో తూర్పు వేపున ఉన్న ఖాళీస్థలంలో మంచం వేసుకొని పడుకొన్నాడు అతనికి హఠాత్తుగా 'టక్ టక్' మని చప్పుడు మెల్లి మెల్లిగా వినిపించింది అతను జాగ్రత్తగా చెవులు నిక్కబొడుచుకొని విన్నాడు ఆ ధ్వని దక్షిణ వేపు గోడదగ్గరనుంచి వస్తున్నట్లు తోచింది అనుమానంతో అతను తన ప్రక్కనే పడుకొన్న తమ్ముణ్ణి నిశ్శబ్దంగా లేపి ఇద్దరూ కలసి దక్షిణపుగోడ వేపు వెళ్లారు. వారికి 5, 6 గజాలలో ఒక నల్లని స్వరూపము గోడమీద ఏదో పొడుగాటి పనిముట్టుతో కొట్టుచున్నట్లు కానవచ్చింది. కిరణ్ వెంటనే 'దొంగ, దొంగ' అని అరుస్తూ ఆ నల్లటి స్వరూపం దగ్గరకు వెళ్లిపోయినాడు. ఆ నల్లటి స్వరూపం దక్షిణపువేపు ప్రహరీగోడతలుపు తీసుకొని పరుగు లంకించుకొంది. కాని కిరణ్ అరుపులకు, దక్షిణపువేపు ఇంట్లోఉన్న మునసబు తన యింట్లో కావలికి పడుకొన్న వెట్టితో సహా మేల్కొని, కిరణ్ యింటి వేపు చూడగానే, పరుగెత్తుతున్న నల్లటి స్వరూపం కనిపించింది మునసబు వెంటనే ఆ దొంగని వెంబడించాడు దొంగ కొంత దూరం పరుగెత్తి, ఇక పరుగెత్తలేక మునసబుకు పట్టుబడ్డాడు ఈలోగా ఊరు అంతా మేల్కొంది

కిరణ్ ఇంట్లో దొంగ కన్నం వేయబోయినాడని అందరికీ తెలిసింది దొంగ ఆకారం పరికించిచూస్తే, అతనొక బుడబుక్కలవాడని తేలింది ఆ వూరిలో క్రొత్తగా పోలీసుస్టేషనుపడి సంవత్సరం కావచ్చింది మునసబు ఆ దొంగను పోలీసు స్టేషనులో అప్పచెప్పాడు కిరణ్ ఆ దొంగ తన యింట్లో కన్నంవేసినట్లు స్టేషనులో స్టేటుమెంటు యిచ్చాడు

పోలీసులు ఆ బుడబుక్కలవానిని ఒక చీకటికొట్లో వేసి రాత్రిఅంతా నుజ్జునుజ్జుగా తన్నారు అతనిపేరు విస్సన్న అని, వాళ్ళ జట్టుఅంతా వూరిబయట 2 మైళ్ళలోఉన్న కాలవగట్టున గుడిసెలలో ఉంటున్నారని అతను చెప్పాడు

ఆమరునాడు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు మరి కొంతమంది పోలీసులతో కలసి, విస్సన్న చెప్పిన గుర్తుల ప్రకారం బుడబుక్కలవాళ్ల గుడిసెలకోసం గాలించారు కాని ప్రయోజనం లేకపోయింది వాళ్ళ ఎక్కడా ఆస్థలంలో నరసంచారం కనిపించలేదు విస్సన్న మోసపుచ్చాడని తెలుసుకొని స్టేషనుకు తిరిగివచ్చి ఆరాత్రివాణ్ణి నానాహింసలు పెట్టారు విస్సన్న ఆదెబ్బలకు తెలివి తప్పిపోయాడు మూడవరోజు ఉదయం విస్సన్న తమ జట్టుఉన్నస్థలం గుర్తులు చెప్పాడు కాని పోలీసులునమ్మక, వాణ్ణి వెంటపెట్టుకొని తమకు దారిచూపమన్నారు వాడు గత్యంతరం లేక, ఆవూరికి నాలుగుమైళ్లదూరంలో అడవిలో తమ జట్టువాళ్లు ఉన్న గుడిసెలదగ్గరకు తీసుకెళ్లాడు పోలీసుజనాన్ని, కొంచెం దూరంలోనే కనిపెట్టిన, విస్సన్న గుంపు వాళ్ళు, తమ ఆడవాళ్లను పిల్లల్ని అక్కడే వదిలిపెట్టి పలాయనం చిత్తగించారు

పోలీసులు అక్కడవున్న పది పదిహేను గుడిసెలలోను జొరబడి కనపడ్డదల్లా ధ్వంసం చేశారు ఆడవాళ్లనూ, పిల్లల్నీ కొట్టారు గుడిసెలన్నీ గాలించారు కాని పోలీసులకు నగలు, నాణాలు ఎక్కడా కనపడలే చిన్న-చిన్న వస్తువులను మినహాయిస్తే, తమవెంటనే ఉన్న విస్సన్నను వాళ్ల గ్యాంగు డబ్బెక్కడ దాచారో చెప్పమని పీడించారు వాడు చాలాసేపు మొండికేశాడు కాని పోలీసులబూట్ల కాళ్ల తన్నులు, బాయొనెట్లపోట్లు పడలేక మత గ్యాంగు డబ్బుదాచిన స్థలం చూపించాడు గుడిసెలకు దూరంగా ఒక గుంటలో నాలుగయిదు కుండలు పాతిపెట్టఉన్నాయి పోలీసులు ఆ కుండలను ఒక్కొక్కటి త్రవ్వితీశారు వాళ్లకళ్లు జిగేలుమన్నాయి ఆ కుండలలో అనేకమయిన వెండి, బంగారు నగలు, ఆభరణాలు, రూపాయలు ఉన్నాయి

(11-వ పేజీ చూడండి)

నరసిమ్మారావుగోరి మామిడితోటలో పెద్దబావికి మోటారింజని తగిలిత్తారని వూరంతా మోగిపోయింది

మామిడితోట పెద్దబావికాడ అగుపించాడు గోపాయికి సెంద్రం సిటారుకొమ్మన కనపడకుండా దాంకుని మిగిలిపోయిన మామిడిపండు కోసిత్తే సెంద్రం గోపాయిని యీమద్దె కొరు బూర తాకనిచ్చాడు

"ఏం అబ్బాయిగోరూ?" అని పలకరిచ్చాడు గోపాయి సెంద్రాన్ని

"మా భావికి మోటారు పెడ్తున్నార్రా గోపాయ్" అన్నాడు సెంద్రం నవ్వుతా

"బాయికి మోటారు తగిలిత్తారా? అదేందండి అబ్బాయిగోరూ?" అన్నాడు గోపాయి

"మోటారంటే మనుషులెక్కే మోటారు కాదురా, నీళ్లు తోడే మోటారు యింక మా మేడమీదకు నీల్లొస్తాయి సంపులు పెట్టంగానే" అన్నాడు సెంద్రం

"మోటారు నీలు తోడుద్దా!" అన్నాడు గోపాయి నోరుదెరిసి

"నీ మొహం నీకేం తెలియదు గొట్టాలు భావిలోకి దింపి మోటారయింజను ఒక్క నిమిషం ఆడిత్తే ఏనుగు తొండమంత ధార పడి కొనేపట్లో యీ తోటంతా తడిసి పోతుంది" అన్నాడు సెంద్రం

"ఆఁ! మరి మా అయ్య అమ్మోళ్లు ఎన్ని నీలయినా ఏతాం ఎత్తుతారుగా?" అన్నాడు గోపాయి

"యింక ఏతాం ఎత్తక్కర్లేదు మనిషి తోడకుండానే ఎన్నయినా నీల్లొస్తాయి మాకు" అన్నాడు సెంద్రం

ఓ మంచిరోజున మామిడితోట పెద్ద బావిలో మోటారింజని దడదడ్లాడింది

తెల్లారి లెగిసింది మొదులు పొద్దు గూకేదాకా రెక్కలిరుసుకుంటూ ఏతాం ఎత్తే కష్టం యిప్పుడు ఎంకన్న కుటుంబానికి తప్పింది అసలు నరసింమ్మారావుగోరింటికి ఎంకన్న కుటుంబం సేసే కష్టం యిప్పుడు దాదాపు ఏమీలేదనే సెప్పకోవాలి ఒకిదంగా ఆరింటో సిల్లర బొల్లర పనికి ఎంకన్న కుటుంబం వున్న పాళంగా సానా పెద్దది

"ఏం పని చేస్తున్నారు వెంకన్నా?" అని నరసిమ్మారావుగోరు ఎంకన్న కుటుంబాన్ని గురించి మంచీ సెడు కనుక్కుంటున్నాడు రోజూ

"ఏం కన్నున్నాయి దొరా బొత్తిగా సేతులు పడిపోయినట్టున్నాయి" అనేవోడు ఎంకన్న.

"నడుంవొంచి పనిచేసేవారికి చేతినిండా రోజూ పని లేకపోతే శిక్ష వేసినట్టుగా వుంటుంది బయట ఎక్కడయినా పన్లుంటే మీరు చేసుకుంటూవుంటం మంచిది వెంకన్నా" అన్నాడు నరసిమ్మారావుగోరు ఓరోజున కష్టంగా

"యిన్నేళ్లు తమను కనిపెట్టుకు బతికిన యీ జీవాలకి యీ వూళ్ళో యింకోసోట మొగం ఎట్ట సెల్లుద్ది దొరా" అన్నాడు ఎంకన్న తలొంచుకుని

యీ కరువు రోజుల్లో తన కుటుంబం నరసిమ్మారావుగోరింటికి గుదిబండయిందని గెహించాడు ఎంకన్న

"అమ్మగారు తెగ యిసుక్కుంటున్నది-ఎట్టనయ్యా?" అన్నది యీరమ్మ ఎంకన్నతో ఓరేత్రి

"మనం ఎటయినా ఎల్లిపోవాల్సిందే" అన్నాడు ఎంకన్న

"ఎటు పోదాం-?", అంది యీరమ్మ కొళినూపులు సూత్తా

"పువు ముంగల మూటలుగట్టు సూద్దాం" అన్నాడు ఎంకన్న గట్టిగా

ఓ కలిపొచ్చే మంచిరోజున తొలి కోడి కుయకతలికే పిల్లల్ని నిదర్లేపి మూట లెత్తుకుండారు ఎంకన్న కుటుంబం గుడిసెలోంచి బయటికొచ్చినాక సుట్టూ తా సీకట్లో ఓపాలి సూసి "తలుపు గొళ్ళెం బెట్టు" అన్నాడు ఎంకన్న బార్లగా తెరిసి కాళీగావుండ గుడిసెను సూసి

"అయ్యా యాడకీ మనం పొయ్యేది-?" అన్నాడు గోపాయి యింకా నిదరమైకం వొదలక

"అరవమాకండి - ముందు ఇక్కణ్ణుంచి పదండి దబ్బున -" అన్నాడు ఎంకన్న ముందు బయల్దేరుతా యింకా సీపిట్లో సీకట్లో కలిసిపోయారు ఎంకన్న కుటుంబం ★

# ఎవరు దొంగ?

(8-వ పేజీ తరువాయి)

దాదాపు వెయ్యిరూపాయి నాణాలు దొరికినయి నగలవిలువే షుమారు మూడువేల రూపాయలదాకా ఉంటుంది

సబ్ ఇన్స్పెక్టరు, పోలీసులు ఆకుండలను జాగ్రత్తగా స్టేషనుకు చేర్చారు కాని క్యాష్ రిజిష్టరులోగాని, ప్రాపర్టీ రిజిస్టరులోగాని, ఈ ఆస్తిని పోలీసులు నమోదు చేయలేదు ఆ డబ్బంతా మూడు భాగాలుచేసి ఒక భాగం ఇన్స్పెక్టరు తీసుకొన్నాడు మిగతా రెండుభాగాలు పదిమంది పోలీసులు పంచుకొన్నారు.

నాల్గవరోజున సబ్ఇన్స్పెక్టరు విస్సన్నను బస్సులో 8 మైళ్ల దూరంలో వున్న సబ్ మేజిస్ట్రేటు దగ్గర హాజరు పెట్టి తన ఊరిలో దొంగతనానికి కన్నంవేసిన నేరం కింద పోలీసు కేసు రిజిష్టరు చేయించాడు విస్సన్నను సబ్ జైలుకు పంపారు

తరువాత సబ్ ఇన్స్పెక్టరు ఛార్జిషీటు మేజిస్ట్రేటు కోర్టులో దాఖలు చేశాడు పదిహేనురోజుల తరువాత విస్సన్నను కోర్టులో హాజరు పెట్టారు మేజిస్ట్రేటుఎదుట కిరణ్, మరికొంతమంది గ్రామస్థులు కోర్టుకు హాజరైనారు కోర్టులో కిరణ్ 'విస్సన్న తనయింట్లో దొంగతనానికి కన్నం వేస్తూంటే పట్టుకొన్నట్టు చెప్పాడు ఇద్దరు ముగ్గురు గ్రామస్థులు దానికి సాక్ష్యమిచ్చారు మేజిస్ట్రేటు విస్సన్నను 'నీమీద నేరం ఋజువయింది నీవు చెప్పకోనేది ఏమన్నా ఉందా' అని అడిగాడు

విస్సన్న "ధర్మప్రభువులు మీరు నా మాట చిత్తగించాలి నేను దొంగతనం చేయటానికి కన్నం వేసిన మాట నిజమే కాని పోలీసులు నన్ను చితకబాదారు చూడండి బాబూ నావంటి మీద దెబ్బలు కనపడక పోయినా నావంట్లో ఎముకలన్నీ ఇరిగినట్లు మహాబాధపెడుతున్నాయి దానికిమీరు ధర్మప్రభువులు న్యాయందయ చేయించాలి" వెంటనే సబ్ ఇన్స్పెక్టరు మేజిస్ట్రేటుతో "అదంతా వట్టిఅబద్ధం కల్పన మేము వాణ్ణి అసలు ముట్టుకోలేదు, సార్" అని చెప్పాడు. మేజిస్ట్రేటు అవునన్నట్లుగా తల ఊపాడు

విస్సన్న! "బాబూ నాది ఇంకో విన్నపం గూడా ఉందండి ఈ పోలీసువాళ్లు మా గుడిసెలలో ఎన్నాళ్లనుంచో దాచుకొన్న నాలుగయిదు వేల రూపాయలు కాజేశారు" అని మొత్తుకొన్నాడు

కాని దొంగమాటలు ఎవరు లక్ష్యపెడతారు? దొంగ ఇంకొకరిమీద దొంగతనం వేస్తే, ఎవరు నమ్మతారు? కోర్టులో విస్సన్న మాటలు గాలిలో కలిసిపోయాయి మేజిస్ట్రేటు విస్సన్నకు ఆరునెలలు ఖైదు వేశాడు బోనులోనుంచి పోలీసులు విస్సన్నను జైలులోకి తీసుకొనివెళ్లారు పోలీసులమీద పల్లెకుకోర్టులో దొంగతనం ఆరోపించినందుకు అతనిని ఎముకలలో సున్నం లేకుండా పోలీసులు మెత్తగా తన్నారు

పోలీసులు మెత్తగా ఎముకలు విరగగొట్టగలరని విస్సన్నకు ఆరోజున తెలిసింది ★